చందన చేయూత ట్రస్ట్ ద్వారా అన్నదానం

ప్రజాశక్తి - ధవళేశ్వరం

అన్ని దానాల్లోకె అన్నదానం మిన్నంటూ చందన చేయూత ట్రస్ట్ మరో సేవా కార్యక్రమానికి నాంది పలికింది. నిత్యం ఉచిత అన్నదానం కోసం ఒక సంచార వాహనం ఏర్పాటు చేశారు. గురువారం ధవళేశ్వరం గ్రామంలో స్థానిక బస్టాండ్ ప్రాంతంలో వైసిపి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నదానాన్ని ప్రారంభించారు. నాగేశ్వర్ మాట్లాడుతూ చందన చేయూత ట్రస్ట్ ద్వారా ఈ ఉచిత అన్నదాన సంచార వాహనం రోజూ సుమారు 100 నుంచి 150 మందికి ఉచితంగా అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ వాహనం రూరల్ నియోజకవర్గంలో పరిధిలోని కడియం, ధవళేశ్వరం, కడియపులంక పూల మార్కెట్, కలెక్టరేట్, ఐదు బళ్ళ మార్కెట్, మల్లయ్య పేట తదితర ప్రధాన జనసంచార కూడళ్లలో రోజుకోచోట ఏర్పాటు చేస్తామని చందన నాగేశ్వర్ తెలిపారు.

ఆశాల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, వర్కర్లపై పని ఒత్తిడి తగ్గించాలని, వేతనాలు పెంచాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ధనలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో ఆశా వర్కర్స్ యూనియన్ 5వ జిల్లా మహాసభలో ఆమె మాట్లాడారు. మహాసభ ప్రారంభానికి ముందు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి పద్మ సిఐటియు పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశాల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి కొత్త సమస్యలు తెచ్చిపెడుతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పథకాలకు కేటాయింపులు తగ్గించి వాటిని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. జీతాలు పెంచకపోగా ధరలు పెంచి చిరు ఉద్యోగులపై బారాలు మోపుతున్నారని అన్నారు. అనంతరం కార్యదర్శి నివేదికను కె.పోశమ్మ, కె.అన్నామణి ప్రవేశపెట్టారు. నివేదికను ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

అన్నామణి, అధ్యక్షులు

పోశమ్మ., కార్యదర్శి

జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఈ మహాసభలో 22 మందితో జిల్లా కమిటీ, 11 మందితో ఆఫీస్ బేరర్స్ ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా కె.అన్నామణి, కార్యదర్శిగా కె.పోశమ్మ, ట్రెజరర్‌గా ఎం.వెంకటలక్ష్మి, గౌరవాధ్యక్షులుగా బి.రాజులోవ, ఆఫీస్ బేరర్స్‌గా టి.నాగమణి, ధనలక్ష్మి, వెంకటలక్ష్మి, టి.త్యాగలక్ష్మి, ఎస్.రాధ, భానుమతి, ఐ.మేరీ, రాజకుమారి ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా కుమారి, బి.లక్ష్మి, సత్యవతి, కె.వెంకటలక్ష్మి, హవేల, వెంకటలక్ష్మి, జి.బేబీ, నిర్మల కుమారి, ద్వారక, జయమ్మ, హేమలత ఎన్నికయ్యారు.

వైసిపిని బంగాళాఖాతంలో కలపాలి

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, కొవ్వూరు, తాళ్లపూడి

సైకో పాలన పోవాలని సైకిల్ పాలన రావాలని, రాబోయే ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలపాలని ప్రతిపక్ష నేత, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పిలుపునిచ్చారు. గురువారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని కొవ్వూరులో నిర్వహించారు. విజయవిహార్ సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కార్యకర్తల ఉత్సాహం గత 40 ఏళ్లలో ఎప్పుడూ చూడలేదన్నారు. వైసిపి అధికారంలోకొచ్చిన తరువాత నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోల్ ధరలన్నీ విపరీతంగా పెరిగాయన్నారు. ఆఖరికి చెత్తపై పన్నువేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. చరిత్రలో ఇలాంటి ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదన్నారు. పోలవరం పర్యటనకు వెళ్లబోతుంటే తనను అడ్డుకున్నారన్నారు. తననే అడ్డుకుంటే ఇంకెవరిని రాణిస్తారని ప్రశ్నించారు. పోలవరం 72 శాతం తన హయాంలోనే పూర్తయ్యిందన్నారు. జగన్ అధికారంలోకి రావడంతోనే పోలవరంపై ఐరెన్‌లెగ్ పడిందన్నారు. రివర్స్ టెండరింగ్‌తో మొదలై కాంట్రాక్టర్లు, ఆఫీసర్లను మార్చేశారన్నారు. తన హయాంలో నిర్మించిన డయాఫ్రమ్ వాల్ నేలపాలైందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం పూర్తయితే రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందేదో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. రాష్ట్రంలో రైతులెవ్వరూ ఆనందంగా లేరన్నారు. రైతుకు గిట్టుబాటు ధర రావట్లేదన్నారు. ధాన్యం కొనుగోలు చేయట్లేదని, చేసినా సకాలంలో డబ్బులు ఇవ్వడంలేదన్నారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వా, పామాయిల్ వంటి ఆదాయ రంగాలు సైతం పూర్తిగా నష్టాలపాలయ్యాయన్నారు. వైసిపి హయాంలో స్వార్థ్యం, అవినీతి రాజ్యమేలడటమే ఈ దుస్థితికి కారణమని అన్నారు. తన హయాంలో కులమత ప్రాంతీయ సమతుల్యాన్ని సాధించానని గుర్తు చేశారు. ప్రస్తుతం వైసిపి పాలనలో ఛీఫ్ సెక్రటరీ మొదలుకుని డిజిపి ఇతర కీలక స్థానాల్లో ఏ ప్రాంతం వారున్నారో ప్రజలు గమనించాలన్నారు. దీనిపై టిడిపి చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. తన జీవితం తెరిచిన పుస్తకమని, తప్పు లేకున్నా బ్లూ మీడియా తనపై అసత్యాలు ప్రచారం చేస్తుందన్నారు. టిడిపి హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. రూ.200 పింఛనును రూ.2వేలు చేశానన్నారు. తానే అధికారంలోకి వస్తే రూ.3వేలు ఇచ్చేవాడినని తెలిపారు. చంద్రన్న బీమా, విదేశీవిద్య, పీజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్, పెళ్లికానుక, రంజాన్ తోఫా, సంక్రాంతి కానుక, బిసిలకు ఆదరణ, ఎస్‌టిలకు బెస్ట్ ఎవలైబుల్ స్కీమ్ పథకాలను వివరించారు. వీటిలో చాలా వరకూ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం నిలిపేసిందన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న టిడిపి అధినేతన నారా చంద్రబాబు

మద్యం, ఇసుక, మైనింగ్ వంటి వాటిలో పూర్తిగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ప్రజలు ఇప్పటికైనా కళ్లు తెరవాలన్నారు. లేకుంటే ప్రజల ఆస్తులకు కూడా ప్రమాదం తప్పదన్నారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మకాలకు పెట్టడమే దీనికి ఉదాహరణ అన్నారు. ప్రజల వద్దకు వెళ్తున్న తనకు సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం టిడిపికి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జవహర్, పీతల సుజాత, ఎంఎల్ఎలు ఆదిరెడ్డి భవాని, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కొవ్వూరు పట్టణ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరావుచౌదరి, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో ఘన స్వాగతం

ఏలూరు జిల్లా నుంచి చంద్రబాబు రోడ్‌షో తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామం వద్ద తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించింది. దీనికి జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ క్రేన్‌తో చంద్రబాబుకు గజమాల వేశారు. తాడిపూడి నుంచి గోదావరి గుడిగట్టు మీదుగా తాళ్లపూడి, వేగేశ్వరపురం, బల్లిపాడు గ్రామాల మీదుగా కొవ్వూరు మండలం చిడిపి గ్రామంలో ప్రవేశించింది. టిడిపి మండల అధ్యక్షుడు నామన పరమేశ్వరరావు ఆధ్వర్యంలో చంద్రబాబుకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు కట్టారు.

ధర్నా చేస్తున్న రైతులు

గోనె సంచుల కొరతపై రైతుల ధర్నా

ప్రజాశక్తి -గోకవరం

కామరాజుపేటకు చెందిన రైతులు ధాన్యం ఎత్తడానికి గోనె సంచుల్లేక చాలా ఇబ్బంది పడుతున్నామని బుధవారం కామరాజుపేట సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ధాన్యం ఎ గ్రేడ్ వచ్చే వరకు ధాన్యం ఆరబెడుతున్నామని 14, 15 మ్యాచురీ శాతం తీసుకుని అధికారులు మిల్లులకు పంపిస్తున్నారని, మిల్లు యాజమాన్యం సిబ్బంది మరలా అక్కడ మ్యాచురి వేస్తే 20, 22 వస్తోందని, మిల్లు యజమానులు అదనంగా డబ్బులు లేక ధాన్యం చెల్లించాలని లారీ అన్లోడ్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కళ్లాల్లో ఎన్ని రోజులు ఆరబెట్టుకోవాలని ప్రశ్నించారు. రైతుల గోడు ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు. విషయం తెలుసుకున్న తహశీల్దారు దివ్యభారతి అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. 17,000 గోనె సంచులు వస్తున్నాయని, రవాణా ఛార్జీలపై అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తానని చెప్పారు. దీంతో రైతులు ధర్నా విరమించారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ సంఘటన స్థలానికి వచ్చి రైతులతో మాట్లాడారు. రైతుల సమస్యలు పరిష్కారానికి హామీ ఇచ్చారు.

మాట్లాడుతున్న వెంకటరమణ

సమస్యలపై విఆర్‌ఎల విజ్ఞప్తి

ప్రజాశక్తి- గోకవరం

గ్రామ రెవెన్యూ సహాయకుల కష్టాన్ని గుర్తించి వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెమొగ్గల వెంకటరమణ కోరాఉ. గురువారం జిల్లా నూతన కార్యవర్గం మొదటి సమావేశాన్ని గోకవరం మండల కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 24 వేల గ్రామ రెవెన్యూ సహాయకుల జీతాలను పెంచాలని, వారి ఆర్థిక కష్టాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న నామినీలుగా పని చేస్తున్న విఆర్‌ఎల ద్యోగాలను పర్మినెంట్ చేయాలన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులు ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ర్యాలి సుబ్బారావు, జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్, రాజమహేంద్రవరం డివిజన్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, డివిజన్ ఉపాధ్యక్షులు పి.రామకృష్ణ పాల్గొన్నారు.

సంక్షేమ నిధిని కార్మికులకే వెచ్చించాలి

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి తూరుగోపు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం భవన నిర్మాణ కార్మికుల డిమాండ్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని తహశీల్దార్ జి.కనకరాజుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ బీమా పథకం అమలుకు, బీమా కంపెనీలకు రూ.830 కోట్లను బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నిధుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.450 కోట్ల నిధులు మళ్లించారన్నారు. ఇప్పుడు కొత్తగా మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో ప్రభుత్వం వసూలు చేసిన బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ నిధులను వెల్ఫేర్ బోర్డుకు జమ చేయడం లేదన్నారు. నిధులు మళ్లించి, స్థానిక మున్సిపల్ అవసరాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం దారి మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులను, సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా సంక్షేమ బోర్డుకు జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వి.వెంకటసుబ్బారావు, ఎన్.శ్రీనివాసు, తాళ్లూరి సుబ్బారావు కేదారీశ్వరరావు, ఇర్రి సుబ్బారావు, ఎం.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పనులు మరింత వేగవంతం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద రీ సర్వే పనులను వేగవంతంగా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత వివరించారు. గురువారం విజయవాడ సిసిఎల్‌ఎ కార్యాలయం నుంచి రీ సర్వే, వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సిసిఎల్‌ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టరు డా.మాధవీలతతో పాటు వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ జి.నరసింహులు, సర్వే అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన 44 గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు చెప్పారు. 13వ నోటిఫికేషన్ అనంతరం చేపట్టాల్సిన ప్రక్రియలను సకాలంలో చేపడతామన్నారు. బుధవారం జిల్లావ్యాప్తంగా ఉన్న సంబంధిత అధికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఉన్న 272 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ సర్వే చేపట్టడం జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని సర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మూడో రోజుకు స్వర్ణోత్సవాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జగనన్న స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా మూడో రోజు గురువారం వివిధ కళారూపాలకు చెందిన మొత్తం 1,456 మంది కళాకారులు పాల్గొన్నారని భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మల్లిఖార్జున రాజు తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా నృత్య ప్రదర్శన విభాగానికి కృష్ణకుమార్, సిహెచ్.శ్రీలక్ష్మీ దేవి, సంగీత విభాగానికి వి.సరస్వతి, ఎం.బాలవిజయలక్ష్మి, జానపద విభాగానికి యడ్ల వెంకటరావు, భాగవతుల మోహన్ రావు, సాంస్కృతిక ప్రదర్శనల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. సాంస్కృతిక సంబరాల్లో మూడో రోజు ప్రదర్శన కళాకారులకు జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి సిహెచ్.శ్రీనివాస్, డిపిఆర్‌ఒ ఐ.కాశయ్య, మ్యూజిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.కృష్ణమోహన్ సత్కరించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి వాలంటీర్ వ్యవస్థ, గ్రామ, వార్డు సచివాలయాలతో అర్హులందరికీ ఇంటికే అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. గురువారం ఇంటింటికీ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటికీ పర్యటించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కొవ్వూరు రూరల్ హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. కొవ్వూరు 17వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర సమయంలో సంక్షేమ పథకాలు ఆపకుండా అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారిచిందన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, జగనన్న ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి కోడూరి శివరామకృష్ణ, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వల్లభశెట్టి గంగాధర శ్రీనివాస్, కొవ్వూరు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు మన్నే పద్మ, గంద్రోతు అంజలీ దేవి, కొవ్వూరు తహశీల్దారు బి.నాగరాజు నాయక్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్, రుత్తాల భాస్కరరావు, కౌన్సిలర్లు అక్షయ పాత్ర శ్రీనివాస రవీంద్ర, పతివాడ నాగమణి, అంకోలు లిల్లీ వెంకట పద్మలీల, తోట లక్ష్మీ ప్రసన్న, మద్దిపట్ల సాయి గీత, వరిగేటి లలితా కుమారి, గుర్రె శరత్, పతివాడ రామారావు పాల్గొన్నారు. **గోపాలపురం** ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు రాజంపాలెంలో ఏర్పాటు చేసిన సమావేశంలోని మాట్లాడారు. కుల మత పార్టీల అతీతంగా లబ్ధిదారులకు పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం సర్పంచ్ కురుకూరి ధనలక్ష్మి నాగేశ్వరరావు దంపతులు ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యురాలు కాకులపాటి లలిత, ఎంపిటిసి గెడ వసంత లక్ష్మి, వైసిపి మండల అధ్యక్షుడు పోతిరెడ్డి నాగరాజు, ఎస్‌కె ఖాదరవలి, ఎస్ఆర్ నాని, బొమ్మ మురళి పాల్గొన్నారు. **గోకవరం** సంజీవయ్య నగరంలో ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదని అడిగి తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాలనీవాసులు విద్యుత్తు స్తంభాల కొరతపై ఆయన దృష్టికి తీసుకువచ్చారు వెంటనే ఎఇ అశోక్‌ను స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, జెడ్‌పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు. ఎస్‌షి సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, వైస్ ఎంపిపి మడికి మైనర్ బాబు, గోకాడ చిట్టిబాబు, ఎంపిటిసి టి.రమ్యశ్రీ ప్రసాద్, దాసరి తమ్మన్న దొర, గాజింగం సత్తిబాబు, పిడుం సతీష్ కుమార్ పాల్గొన్నారు.

కొవ్వూరులో సమస్యలు తెలుసుకుంటున్న హోమ్ శాఖ మంత్రి

ఓటరు నమోదు, ఆధార్‌పై సమీక్ష

ప్రజాశక్తి-నల్లజర్ల

ఓటరు నమోదు, ఆధార్ అనుసంధానంపై మండలంలోని అన్ని బుత్ లెవల్ అధికారులతో తహశీల్దారు మహమ్మద్ మక్సూద్ ఆలీ గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు వి.కిషోర్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు కార్డునకు ఆధార్‌ను అనుసంధానం చేయడం, ఇంటింటి సర్వే, నవంబర్ 19, 20 తేదీల్లో నిర్వహించిన స్పెషల్ కాంపైన్‌లో వచ్చిన కొత్త ఓటర్ నమోదు, చనిపోయినవారి ఓట్లు తొలగించడం గురించి, ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఆఫీసర్ తమ పోలింగ్ స్టేషన్ వివరాలపై అవగాహన కలిగిఉండాలన్నారు. 17 ఏళ్ల పైబడిన వారిని గుర్తించి కొత్తగా ఓటుగా నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సూపర్‌వైజర్లు, మరల ఎలక్షన్ ఆపరేటర్ కె.యోహాను పాల్గొన్నారు.

రేషన్‌లో కందిపప్పు పంపిణీ

ప్రజాశక్తి -దేవరపల్లి

రేషన్ కార్డుదారులకు డిసెంబర్‌లో బియ్యంతో పాటు కందిపప్పు కూడా పంపిణీ చేస్తామని పౌర సరఫరాల డిప్యూటీ తహశీల్దార్ సుజాత తెలిపారు. దేవరపల్లిలో ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డుకు కిలో కందిపప్పు, అరకిలో పంచదార పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ గురువారం నుండి ప్రారంభం అవుతుందని చెప్పారు. కిలో కందిపప్పు రూ.67, అరకిలో పంచదార రూ.17 చొప్పున కార్డుదారులు చెల్లించాలన్నారు.

పథకాలపై బురద జల్లడం మానుకోవాలి

ప్రజాశక్తి-గోకవరం

వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక టిడిపి నాయకులు అవసరపు రాద్ధాంతం చేస్తున్నారని ప్రభుత్వ పథకాలపై బురద జల ప్రయత్నాల మానుకోవాలని ఎంపిపి సంకర శ్రీవల్లి వీరబాబు, పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్యుతాపురానికి చెందిన వితంతువు ఏగిపాడి సింహాచలం జులై 21న పింఛనుకు దరఖాస్తు చేశారని, జనవరి 1వ తేదీ నుంచి పింఛను ఇస్తారని తెలిపారు. అవగాహన లేకుండా టిడిపి ప్రవర్తిస్తున్న తీరు చాలా బాధాకరమన్నారు. వైసిపి ప్రభుత్వంలో చివరి లబ్ధిదారుల వరకు నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. పింఛన్ల మంజూరు విషయంలో ప్రతి సంవత్సరం జూలై జనవరి నెలలో నూతన పింఛన్లు గ్రామ వాలంటరీ సహాయంతో వద్ద వితంతువు వికలాంగులు పింఛన్లు గతంలో లేని విధంగా ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు ఇస్తున్నారని తెలిపారు అటువంటి ప్రభుత్వంపై బురద జల్లడం బాధాకరం అని తెలిపారు ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం సర్పంచ్ బత్తుల శ్రీను ఇఒపిఆర్‌డి ఎం.రాజేశ్వరరావు కార్యదర్శి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

తొక్కుడు ఎక్కువ.. నొక్కుడు తక్కువ అయిపోయిందిరా..!!

ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం

ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పలువురు అధికారులు, వైద్య సిబ్బంది పిలుపు ఇచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం సిటీలో వై.జంక్షన్, తుమ్మలోవ, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టరు డాక్టర మాధవీలత, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రత్యూషకుమారి, వైద్యాధికారులతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం స్థానిక డాక్టర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. నేడు ఆధునాతన చికిత్స, మందులు అందుబాటులో ఉన్నాయని, వైద్యుల సూచన సలహాల మేరకు మందులు, ఆహారం తీసుకోవడం వలన దీర్ఘకాల జీవితాన్ని పొందవచ్చని చెప్పారు. డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర సలహా, ఐసిటిసి కేంద్రాలు, సమీకత ఐసిటిసిలు, చికిత్సా కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎయిడ్స్, టిబి కంట్రోల్ అధికారి డాక్టర్ ఎన్.వసుందర మాట్లాడుతూ మాట్లాడారు. ఛేంజెస్ స్వచ్ఛంద సంస్థ 15 మంది చిన్నారులలకు, వాలెంటరీ సర్వీసెస్ స్వచ్ఛంద సంస్థ 30 పెద్దలకు పోషకాహార కిట్లను అందజేసారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ బి.లూసి కార్డిలియా, ఎంహెచ్ఒ వినూత్న, డాక్టర్ కోమలి, సిడిపిఒ సిహెచ్‌వి.నరసమ్మ, త్రీ టౌన్ సిఐ జి.మధుబాబు మాట్లాడారు. **సీతానగరంలో** పిహెచ్‌సి వద్ద వైద్యులు డాక్టర్ రాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. **కొవ్వూరు రూరల్** ఆర్‌డిఒ కార్యాలయం వద్ద అవగాహన ర్యాలీని హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత జెండా ఊపి ప్రారంభించారు. కొవ్వూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వల్లభశెట్టి గంగాధర శ్రీనివాస్, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ భావన రత్న కుమారి, మాజీ ఎంఎల్‌సి కోడూరి శివరామకృష్ణ, వైస్ చైర్‌పర్సన్‌లు మన్నె పద్మ, గంద్రోతు అంజలీదేవి, మున్సిపల్ కమిషనర్, బి.శ్రీకాంత్ పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** ఆరోగ్య ఉప కేంద్రం వద్ద నిర్వహించిన ర్యాలీలో తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి పోలవరం సత్యనారాయణ, బద్దే ప్రశాంతి, వీర్ల శివపార్వతి పాల్గొన్నారు. **ధవళేశ్వరం** పిహెచ్‌సిలో టిబి రోగులకు పౌష్టికాహారం అందించారు. డాక్టర్ ఎం.వసుంధర మాట్లాడారు. సంఘమిత్ర, గ్రేస్ చారిటబుల్ ట్రస్ట్ సాయంతో రోగులకు కిట్లు అందజేశారు. డాక్టర్ రోషన్ వర్జిల్, యార్లగడ్డ చిట్టిబాబు, ఎం.అశోక్ కుమార్ పాల్గొన్నారు. **గోపాలపురం** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. చెక్‌పోస్ట్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ప్రిన్సిపల్ టి.ఉమాదేవి పాల్గొన్నారు. **చాగల్లు** మార్కొండపాడు పిహెచ్‌సిలో వైద్యాధికారులు పి.రవికుమార్, అరుణరాయ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కె.కనకరత్నం, ఎం.రాజశేఖర్, జి.బాబ్జి పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో..

ప్రజా బాటలో జనసేన నాయకులు

మోర్తలో పవనన్న ప్రజా బాట

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు పవనన్న ప్రజా బాట కార్యక్రమం గ్రామ గ్రామానా నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రియా సౌజన్య తెలిపారు. గురువారం మండలం లోని మోర్త గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు వీరమళ్ల బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె.సావరం ఎంపిటిసి కాకర్ల కరుణాకర్, రంగా రమేష్, వాకా ఇంద్ర గౌడ్, మండలం నాయకులు, మోర్త జనసైనికులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రైల్వే స్టేషన్ ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటర్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రైల్వే రైల్వే బుకింగ్ కౌంటర్ పక్కన సుమారు 45 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి మతి చెందినట్లు తెలిపారు. స్టేషన్ ఎస్ఎస్ కె.సత్యనారాయణస్వామి ఇచ్చిన సమాచారంపై ఆర్‌పిఎఫ్ ఎస్ఐ బి.లోవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

అధికారులపై దాడికి యత్నం

సారా వ్యాపారులపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

సారా తయారీ, అమ్మకాలపై ఎక్సైజ్ అధికారులు కటువుగా వ్యవహరించడంతో సహనం కోల్పోయిన సారా వ్యాపారులు వారిపై దాడికి యత్నించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కోరుకొండ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కోరుకొండ, గోకవరం, సీతానగరం మండలాలు ఉన్నాయి. సీతానగరంలోని శెట్టిబలిజ పేటకు చెందిన ఒక వ్యక్తి నాటు సారా అమ్ముతున్నారని సమాచారం మేరకు కోరుకొండ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తన సిబ్బందితో సహా దాడి చేసి పట్టుకున్నారు. అక్రమ సారా తరలిస్తున్న వ్యక్తిని తీసుకు రావడానికి ప్రయత్నించడంతో సారా వ్యాపారికి సంబంధించిన బంధువు ఒకరు సంబంధిత సిబ్బంది విధులకు ఆటంకం కల్పించడమే కాకుండా వాళ్లపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రతిఘటించిన సిబ్బంది తక్షణం సీతానగరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేశారని సిఐ సత్యనారాయణ తెలిపారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి - మండపేట

స్థానిక బైపాస్ రోడ్డులోని రైతు వల్లూరి శ్రీనివాసుకు చెందిన గడ్డివామి గురువారం దగ్ధమైంది. రైతులు ఇచ్చిన సమాచారం మేరకు మండపేట అగ్నిమాపక అధికారి జె.హనుమంతరావు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. గడ్డివామి పైన ఉన్న విద్యుత్ వైర్లపై పక్షులు వాలడంతో వైర్లు కలిసిపోవడంతో నిప్పులు చెలరేగాయి. ఇవి గడ్డివామిపై పడటంతో దగ్ధమైంది. సుమారు రూ.50 వేల నష్టం ఉంటుందని ఫైర్ అధికారి తెలిపారు.

సచివాలయంలో డిఎల్‌డిఒ తనిఖీలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలో జగన్నాయకులపాలెం సచివాలయాన్ని రామచంద్రపురం డిఎల్‌డిఒ శాంతి గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో రికార్డులను, హాజరుపట్టీని పరిశీలించారు. సచివాలయంలో సంక్షేమ క్యాలెండర్, నవరత్నాలకు సంబంధించిన పోస్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు . సిబ్బంది పనితీరుపై సెక్రటరీని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎంపిడిఒ కీర్తి స్పందన, సెక్రటరీ ప్రసాద్‌రెడ్డి, విఆర్‌ఒ సత్యగౌరి, వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ సాగే రాజేష్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు దాట్ల పరామర్శ

ప్రజాశక్తి - కాట్రేనికోన

మాతృవియోగంతో బాధపడుతున్న కాట్రేనికొన మండల కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు గ్రంధి శ్రీనివాసరావును టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాట్ల బుచ్చిబాబు గురువారం పరామర్శించారు, ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఆర్యవైశ్య నాయకులు కంచర్ల రామకృష్ణ, మోటమర్రి సత్యనారాయణమూర్తి, భాస్కరరావు, టిడిపి మండల అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, శెట్టిబలిజ సాధికార కమిటీ సభ్యులు విత్తనాల వెంకటరమణ, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు విత్తనాల బుజ్జి, నాయకులు వాసంశెట్టి రాజేశ్వరరావు, కడలి సత్యనారాయణ, కోటిపల్లి సత్యనారాయణ, వీరబాబు, బీర అంబేద్కర్, లోవరాజు, రబ్బాని తదితరులున్నారు.

పలు కుటుంబాలకు ఎంఎల్‌ఎ వేగుళ్ల పరామర్శ

ప్రజాశక్తి -మండపేట

స్థానిక 3, 16 వార్డులలో ఇటీవల మరణించిన వేలిచేటి భార్గవి, గనిశెట్టి నాగమణి కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

యు.కొత్తపల్లి మండలంలో శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటన్నర వరకు ఉప్పాడ, అమీనాబాద్, కొత్తపల్లి, వాకతిప్ప, కుతుకుడు మిల్లి, కొమరగిరి, గోర్స, కొండవరం, ఇసుకపల్లి, సోటివారి వారి పాకలు, ఎండపల్లి, నాగులపల్లి, ఉప్పరగూడెం, రమణక్కపేట, పొన్నాడ, కోనపాపేట, మూలపేట, అమరవల్లి, రామన్నపాలెం, అలాగే పిఠాపురం మండలంలో మాధవపురం గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారుల సహకరించాలని ఏఈ జీ ప్రసాద్ తెలిపారు. **కాజులూరు** సబ్ స్టేషన్ పరిధిలో లైన్‌ల మరమ్మతులు భాగంగా కాజులూరు తిప్పరాజు పాలెం అయిత పూడి గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందన వినియోగదారులు అందరూ సహకరించ వలసిందిగా ఎఇ..జి ప్రసాద్ కోరారు.

శాంతివర్ధన సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - పెద్దాపురం

వికలాంగ బాలల కోసం శాంతి వర్ధన పాఠశాల సేవలు మరువ లేనివని వ్యవసాయ శాఖ ఎడి ఎ.దైవకుమార్ అన్నారు. పులిమేరులోని శాంతి వర్ధన వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో గురువారం జరిగిన పౌష్టికాహార దినుసుల కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పాఠశాలలో వైఆర్‌జి కేర్ ప్రాజెక్టు సహాయంతో సేవలు పొందుతున్న 30 మంది హెచ్‌ఐవి ప్రభావిత బాలలకు ఎడి దైవకుమార్, సుమనిలు వ్యాధి నిరోధక శక్తిని పెంచే పౌష్టికాహార దినుసులతో పాటు మల్టీ విటమిన్ టాబ్లెట్స్, ఎనర్జీ డ్రింకులు, వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు, ప్రిన్సిపాల్ ఆర్ సత్య, వైఆర్‌జిసిపి కేర్ టేకర్ సాయి, పాఠశాల ఎఒ వేణుగోపాల్, బాబి, శాంతివర్ధన్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్‌ఎ నిర్ణయాలతో సంబంధం లేదు

టిడిపి కాకినాడ రూరల్ నాయకులు

ప్రజాశక్తి- కరప

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు సొంత నిర్ణయాలతో చేపట్టే కార్యక్రమాలకు తమకు ఎటువంటి సంబంధం లేదని టిడిపి రూరల్ నాయకులు తెలిపారు. గురువారం కరప గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవు వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి మాజీ సభ్యులు రామదేవు సీతయ్యదొర, ఎంపిటిసి సభ్యులు వినోద్, సిహెచ్.జగన్, నాయకులు కాకరపల్లి చలపతిరావు, కొల్లాబత్తుల అప్పారావు మాటాడారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలిపారు. రూరల్ మాజీ ఎంఎల్‌ఎ అనంతలక్ష్మి సత్తిబాబు వారి సొంత నిర్ణయాలతో చేపట్టిన కార్యక్రమానికి తాము హాజరుకాబోమని స్పష్టం చేశారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో తామెవ్వరూ పాల్గొనబోమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రొక్క రవి గుబ్బల ప్రసాద్ కంటిపూడి వెంకట రత్నం చౌదరి బెంజిమెన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.206 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లాలో ఖరీఫ్‌కు సంబంధించి ఇప్పటి వరకూ రూ.206 కోట్ల విలువైన 1,04,974 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని జెసి సిహెచ్.శ్రీధర్ తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో 2.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జిల్లాలోని ఆర్‌బికెల పరిధిలో 239 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటి వరకూ 36.83 శాతం ధాన్యాన్ని 18,605 మంది రైతుల నుంచి సేకరించామని తెలిపారు.

సమగ్ర ఓటర్ల జాబితాయే లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

సమగ్ర ఓటర్ల జాబితా రూపకల్పన దిశగా విధుల్లో ఉన్న సిబ్బంది పని చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కే.రమేష్ సూచించారు. గురువారం స్మార్ట్ సిటీ కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణ పై బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడారు. ప్రతి బిఎల్‌ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి అందుబాటులో ఉన్న ఓటర్ల జాబితా ప్రకారం పరిశీలన చేయాలన్నారు. ప్రస్తుత జాబితా ప్రకారం ఓటర్లు స్థితిని పరిశీలించడంతో పాటు వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే కొత్త ఓటర్లకు సంబంధించిన దరఖాస్తులను కూడా స్వీకరించాలని సూచించారు. అలాగే ఓటర్ల జాబితాలలో తప్పులు సరి చేయడం వంటి దరఖాస్తులను కూడా స్వీకరించవచ్చునున్నారు. మరోవైపు ఓటర్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. రామచంద్రపురం తహశీల్దార్ తేజేశ్వరరావు సమావేశానికి విచ్చేసిన బిఎల్ఓ లు, వీఆర్వోలకు శిక్షణను ఇచ్చారు. సమావేశంలో కాకినాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, తహశీల్దార్ వై హెచ్ ఎస్ సతీష్, పలువురు ఏఈఆర్‌ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

'నాడు-నేడు'తో పాఠశాలల రూపురేఖల మార్పు

ప్రజాశక్తి -కాట్రేనికోన

నాడు-నేడు కార్యక్రమంతో వైసిపి ప్రభుత్వ హయాల్లో పాఠశాలల రూపురేఖలు మారాయని జడ్‌పిటిసి సభ్యులు నేల కిశోర్‌కుమార్ అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలయ కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ పథకంలో భాగంగా కందికుప్ప పంచాయతి బొజ్జావారిపేట ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణ కోసం రూ.16 లక్షల కేటాయించారు. ఈ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లగల వెంకటలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు వై.సుబ్బారావు, ఎంపిటిసి సభ్యులు జి.గుణవేణుకుమార్, హెచ్‌ఎం టి.షర్మిల, సిఆర్‌పి పాము రవికుమార్, గ్రామ కమిటీ కన్వీనర్ వై.క్షణరావు, నాయకులు నాయకులు అప్పారావు, జె.వరప్రసాద్, బి.అప్పారావు, వి.శరత్, ఎన్.ధనరాజు, బి.రవివర్మ, దాసరి ధన ప్రసాద్, కాశి భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాషన్ టెక్నాలజీ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

శిక్షణను ప్రారంభిస్తున్న సుధారాణి తదితరులు

సామర్లకోట లయన్స్ క్లబ్ శ్రీ భీమేశ్వర ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ కళాశాలలో ఫ్యాషన్ టెక్నాలజీ కోర్స్‌లో భాగంగా విద్యార్థినీలకు 3 నెలలు టైలరింగ్ శిక్షణను లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎస్ సుధారాణి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రస్తుతం ఫ్యాషన్ డిజైనింగ్‌లో ఉద్యోగా వకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు. శిక్షణానంతరం కుట్టు మిషన్‌లను అందించనున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సేపేని సురేష్, నాయకులు కర్రి ఆదినారాయణ రెడ్డి, ఎంజేఎఫ్ లు చిత్తులూరి వీర్రాజు (రాజా), ఎన్ నారాయణరావు, క్లబ్ మెంబర్స్, టైలరింగ్ టీచర్ ప్రిన్సిపాల్ పి శ్రీరామమూర్తి, లెక్చరర్స్ కె సుధా రాణి, కె లలితా కుమారి, కోర్స్ కమీర్షియల్ గవర్నమెంట్ టెక్నాలజీ, పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ దత్త జయంతి సప్తహ హోత్సవం

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలో శ్రీదత్త జయంతి సప్తహ మహోత్సవాలు గురువారం ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. పురవీధుల గుండా మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. పలువురు భక్తులు పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ ఇఒ సౌజన్యప్రభాకర్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రెడ్డెం జనార్ధన్‌రావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పైండా శ్రీరామ్మూర్తి, ముమ్మిడి శ్రీహరి, చెక్క దత్తచలపతి, ఎ.మహాలక్ష్మి, ఎన్.సూర్యప్రసాద్,ఎం.విజయలక్ష్మి, జి.రమణమ్మ, కె.దేవి, డి.వెంకట సుబ్రహ్మణ్యం, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఇప్పటి వరకు రైతు భరోసా పొందన రైతులు ఈ నెల రెండో తేదీలోగా రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.పవిత్ర గురువారం తెలిపారు. పిఎం కిసాన్ సమ్మన్ నిధి పథకం కింద లబ్ధి పొందుతున్న రైతులందరూ ఇకెవైసిని తప్పని సరిగా చేయించుకోవాలన్నారు. ఇకెవైసి చేసుకుంటేనే కేంద్ర ప్రభుత్వం అందించే రూ.2వేలు ఇన్‌స్టాల్‌మెంట్ కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటి వరకు రైతు భరోసా పొందని రైతులు ఉంటే 2023 కి గానూ ఆర్‌బికెలో ఈనెల 2వ తేదీ నాటికి ఆర్జీ పెట్టుకోవాలని ఆమె తెలిపారు.

విజేస్ ఆధ్వర్యంలోఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి- రాజానగరం

ర్యాలీ నిర్వహిస్తున్న విజేస్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

స్థానిక దివాన్‌చెరువులోని విజేస్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహనా ర్యాలీ చేపట్టారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర మాట్లాడారు. ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడం ద్వారా నివారించొచ్చున్నారు. కరస్పాండెంట్, సెక్రటరీ డాక్టర్ ఎన్‌వివి.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్ ప్రాణాంతకం కాదు, అంటువ్యాధి కాదన్నారు. ఎయిడ్స్ రోగులు ఇమ్యూనిటీని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ పివి.కిశోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్ బుల్లియ్యకు రమణారావు పరామర్శ

ఉప్పలగుప్తం : భార్యా వియోగంతో బాధపడుతున్న గోపవరం సర్పంచ్ కుంచే బుల్లియ్యను వైసిపి అమలాపురం నియోజకవర్గం యువజన నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గురువారం పరామర్శించారు. బుల్లియ్య సతీమణి శారద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుల్లియ్య భార్య శారద(65) బుధవారం మృతి చెందారు. పరామర్శించిన వారిలో ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు, వార్డు సభ్యుడు మధుర వెంకటేష్, పి.మోహన్ తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పలువురి ఎంపిక

ప్రజాశక్తి - పిఠాపురం, కాజులూరు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు పలువురు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ స్థానిక ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ క్రీడా మైదానంలో బాల బాలికలకు అండర్-14,17,19 విభాగాల్లో రగ్బీ, ఆర్చరీ టైక్వాండో క్రీడలకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ జూనియర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు, అండర్ 14,17 స్కూల్ గేమ్స్ సెక్రటరీ బి ప్రసాద్, అండర్ 19 గేమ్స్ సెక్రటరీ వై తాతబ్బాయి, జిల్లా పిఈటి అసోసియేషన్ అధ్యక్షులువి రవిరాజు జిల్లా రగ్బీ సంఘ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి నాగేంద్ర కుమార్‌లు ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా నుండి సుమారు 200 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు సుమారు 70 మంది క్రీడాకారులు త్వరలో కర్నూలులో జరగబోయే రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లోనూ, కడపలో జరగబోయే రాష్ట్రస్థాయి టైక్వాండో, ఆర్చరీ పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపిక చేశారు. ఈ పోటీలు డిఇఒ హైస్కూల్ ఎడ్యుకేషన్, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సహకారంతో ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీలకు టెక్నికల్ కమిటీగా సాల్మన్ రాజ్, సునీల్ దేశాయ్, జెఎన్ఎస్.గోపాలకృష్ణ, హరిబాబు, అర్జునరావు, వంశీ, అఖిల్ సాయి, పి.లక్ష్మణరావు వ్యవహరించారు.

కాజులూరు : రాష్ట్రస్థాయి పోటీలకు 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారని గొల్లపాలెం జడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎం కే.వెంకటలక్ష్మి గురువారం తెలిపారు. కరప మండలం పెద్దాపురప్పాడు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్, బేస్ బాల్ ఎంపికలో గొల్లపాలెం జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కరిచారు. అండర్-17 సాఫ్ట్ బాల్ విభాగంలో కె.మధు వీర చరణ్, వి.రవితేజ, ఎన్.భువనేశ్వరి, వై. జాహ్నవి ఎంపికయ్యారు. అండర్-17 బేస్ బాల్ విభాగంలో బి.బాల యువరాజ్, వైవి. జయ రామ కిషన్, ఎ.ఎ.కనకమహాలక్ష్మి, పి.రూపసాయిఈశ్వరి ఎంపికయ్యారు. అండర్-14 సాఫ్ట్ బాల్ విభాగంలో పి.శ్యామ్ కుమార్, ఎం.వికాస్, ఎం.దుర్గ, ఎం.ఈశ్వరి ఎంపిక కాగా, అండర్-14 బేస్ బాల్ విభాగంలో ఆర్.పవిత్ర, పి.అక్షయ ఎంపిక అయ్యారని తెలిపారు. వీరు ఈ నెల ఏలూరు, శ్రీకాకుళం, కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని హెచ్‌ఎం. వెంకట లక్ష్మి తెలిపారు.

In The Court Of Hon'ble 3rd Additional Junior Civil Judge : Kakinada
O.S.No. 26/2022

Between:
State Bank Of India Retail Assets, Small & Medium Enterprises Center, Kakinada Represented by its Manager, Chilukoti Venkata Sivanaga Kumar, SARC, Kakinada. ...*Plaintiff*

AND

M/s. Ratna Car Travels, rep. by its Managing Partner Rayudu Srinivas & others ...*Defendants*

TO:
5) Mediboina Narasimharao, S/o. Balaram, aged 46 yrs, Business, R/o. D.No. 1-6-15. 3rd Sri Ram Nagar, Kondayyapalem, Bhanugudi Jnc, Kakinada.

పై నెంబరు దావాలో 5వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.30-12-2022వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేనిఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.వి.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98662 11196

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
F.D.I.A.No. 199/2021 in O.S.No. 97/2020

Between:
గుబ్బల సత్యనారాయణ ...పిటీషనరు
మరియు
టేకుమూడి సూర్య భాస్కరరావు ...రెస్పాండెంటు

టు: రెస్పాండెంటు:
టేకుమూడి సూర్య భాస్కరరావు, S/o. కామరాజు, R/o. 4-392/18, జిల్లాపరిషత్ హైస్కూల్, న్యూ గైగులపాడు, కాకినాడ.

పై నెంబరు F.D.I.A.No. 199/2021 in O.S.No. 97/2020 నందు మీరు రెస్పాండెంట్ అయ్యివున్నారు. పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీచేయుటకు ఆర్డరు వేసియున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.09-12-2022వ తేదీకి వాయిదా వేసినారు.** మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని మీకు ఆక్షేపణలు ఉన్నచో దాఖలు చేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమయినది.

షేక్ అమీర్ జాని
కాకినాడ అడ్వకేటు, కాకినాడ
01-12-22. సెల్: 9642406830

ప్రకటన
మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో : కాకినాడ
H.M.O.P. No. 142/2021

Between:
అండిబోయిన వెంకట రమణ ...పిటీషనర్
మరియు
అండిబోయిన దుర్గ & అనదర్ ...రెస్పాండెంట్స్

To,
R_2 : బత్తిన అప్పారావు @ బుజ్జి
S/o. అప్పారావు, డో.నెం. 2-2-75, ఆంజనేయ స్వామి విగ్రహం ఎదుట వీధి, కుమ్మర లేన్, అగ్రహారం, బస్టాండ్ ప్రక్కన, పిఠాపురం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం చివరిసారిగా **ది. 12-12-2022** సంవత్సరం తేదీ నాటికి పైన తెలిపిన కోర్టులో వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, మీ తరపున ప్లీడరు గారి ద్వారా గానీ మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల పై కోర్టులో తెలియపరచవలెను. లేని యెడల సదరు తీర్పు మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

R.V. సుబ్రహ్మణ్యం, అడ్వకేట్
పిటీషనర్ తరపు న్యాయవాది
కాకినాడ.
కాకినాడ.
ది. 01-12-2022

దావా సమను ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు
O.S.No.107/2016

వాది: ఎస్.వి.వి.ఎస్.ఎస్.వేణుగోపాల్
అండ్
ప్రతివాదులు: పేరి సుబ్రహ్మణ్యం (డైడ్) వగైరా

ప్రతివాది-2:
పాతూరి లక్ష్మి స్నేహ, భర్త: గోపాల కృష్ణం రాజు, C/o. వై.శ్రీరామకుమార్, డోర్.నెం.1-1, హనుమాన్ టెంపుల్ ఎదురుగా, పనసపాడు, సామర్లకోట మండలం.

పై నెంబరు దావా పరిహారం నిమిత్తం మీపై కోర్టులో వాది అను వారు ప్రతివాదిగా చేర్చమని దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు ఉన్న తెలియచేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది.08-12-2022 తేది ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెను.** లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

తటవర్తి సత్యనారాయణ
వాది తరుపున అడ్వకేట్,
ఓల్డ్ కాలేజి స్ట్రీట్, పెద్దాపురం.
సెల్: 98856 57091

మహారాజ శ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పిఠాపురం వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 64/2015

బిట్వీన్:
1) చిక్కాల వెంకట చంద్రమౌళి
2) కంఠం విజయ సుధ ...వాదులు
మరియు
1) కొండమూరి తులసి బృంధావనం
2) కర్రి రాఘవమ్మ ...ప్రతివాది

2వ ప్రతివాది:
కర్రి రాఘవమ్మ, భర్త: రామకృష్ణ, R/o. గోరింట గ్రామము, పెద్దాపురం మండలం.

పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది.05-12-2022 తేదీకు వాయిదా వేసియున్నారు.** సదరు వాయిదా రోజున శ్రీ కోర్టు వారు ఎదుట ఉదయం గం॥ 10:30లకు స్వయముగా గానీ, ప్లీడరుగారి ద్వారాగానీ హాజరై మీ అభ్యంతరములు తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ:- 05-12-2022
కందా వెంకట రమణ
అడ్వకేట్, పిఠాపురం.
సెల్: 93463 30567

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు
I.A.No.791 /2016 in O.S. No.107/2016

పిటీషనరు: ఎస్.వి.వి.ఎస్.ఎస్.వేణుగోపాల్
అండ్
రెస్పాండెంటు: పేరి సుబ్రహ్మణ్యం(డైడ్) వగైరా

రెస్పాండెంటు-2:
పాతూరి లక్ష్మి స్నేహ, భర్త: గోపాల కృష్ణం రాజు, C/o. వై.శ్రీరామకుమార్, డోర్.నెం.1-1, హనుమాన్ టెంపుల్ ఎదురుగా, పనసపాడు, సామర్లకోట మండలం.

పై నెంబరు దావా పిటీషను పరిహారం నిమిత్తం మీ పై కోర్టులో పిటీషనరు జప్తు పిటీషనులో పార్టిగా చేర్చమని పిటీషను దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియచేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది.08-12-2022 తేది ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెను.** లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

తటవర్తి సత్యనారాయణ
పిటిషనర్ తరపున అడ్వకేట్,
ఓల్డ్ కాలెజి స్ట్రీట్, పెద్దాపురం.
సెల్: 98856 57091

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 142/2022

Between:
గోపు కృష్ణ సత్యనారాయణ ...వాది
అండ్
బుద్దాల వీరవెంకటరమణ ...ప్రతివాది

టు: ప్రతివాది:
బుద్దాల వీర వెంకట రమణ, తండ్రి: నూకరాజు, డో.నెం. 3-36, రామాలయం వీధి, తిరుపతి గ్రామం, పెద్దాపురం మండలం.

పై నెంబరు దావాను వాది తనకు రావలసిన ప్రాంశరీ నోటు బాకీ నిమిత్తం ప్రతివాది అయిన మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ఐ.ఎ.నెం. 140/2022 పిటీషను దాఖలు చేసి మీ ఆస్థిని తోడజప్తు కూడా చేయించియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమితం **ది.14-12-2022 సం॥రం తేదీన వాయిదా అయ్యి వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాగాల ఉమామహేశ్వరరావు
కాకినాడ అడ్వకేటు, కాకినాడ
01-12-22. సెల్: 86397 16555

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 143/2022

Between:
గోపు బాపన్న దొర ...వాది
అండ్
బుద్దాల వీరవెంకటరమణ ...ప్రతివాది

టు: ప్రతివాది:
బుద్దాల వీర వెంకట రమణ, తండ్రి: నూకరాజు, డో.నెం. 3-36, రామాలయం వీధి, తిరుపతి గ్రామం, పెద్దాపురం మండలం.

పై నెంబరు దావాను వాది తనకు రావలసిన ప్రాంశరీ నోటు బాకీ నిమిత్తం ప్రతివాది అయిన మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ఐ.ఎ.నెం. 141/2022 పిటీషను దాఖలు చేసి మీ ఆస్థిని తోడజప్తు కూడా చేయించియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమితం **ది.14-12-2022 సం॥రం తేదీన వాయిదా అయ్యి వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాగాల ఉమామహేశ్వరరావు
కాకినాడ అడ్వకేటు, కాకినాడ
01-12-22. సెల్: 86397 16555

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 144/2022

Between:
సామిరెడ్డి లోవరాజు ...వాది
అండ్
బుద్దాల వీరవెంకటరమణ ...ప్రతివాది

టు: ప్రతివాది:
బుద్దాల వీర వెంకట రమణ, తండ్రి: నూకరాజు, డో.నెం. 3-36, రామాలయం వీధి, తిరుపతి గ్రామం, పెద్దాపురం మండలం.

పై నెంబరు దావాను వాది తనకు రావలసిన ప్రాంశరీ నోటు బాకీ నిమిత్తం ప్రతివాది అయిన మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ఐ.ఎ.నెం. 142/2022 పిటీషను దాఖలు చేసి మీ ఆస్థిని తోడజప్తు కూడా చేయించియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమితం **ది.14-12-2022 సం॥రం తేదీన వాయిదా అయ్యి వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాగాల ఉమామహేశ్వరరావు
కాకినాడ అడ్వకేటు, కాకినాడ
01-12-22. సెల్: 86397 16555

DBS
DBS Bank India Limited
కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
08813-231232

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపిన వారు తమ బాకీలను చెల్లించి యుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారు నగలు **ది.07-12-2022 బుధవారం మధ్యాహ్నం 2:30 ని॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలను జమ కట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.07-12-2022 బుధవారం మధ్యాహ్నం గం॥ 2:30 ని॥ల లోపు రూ. 1000/- అడ్వాన్సుగా చెల్లించవలయును. ఎట్టి కారణము చూపకనే వేలమును రద్దు చేయుటకు కానీ, వాయిదా వేయుటకు కానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా, బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. మరియు వేలము తదితర ఖర్చుల వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు నోటీసులు వర్తిస్తుంది. నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిగా తెలియజేయటమైనది.

నెం.	గోల్డ్‌లోను అకౌంటు నెం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	గ్రాములు
1	0327772000003823	(లేటు) షేక్ అతావుల్లా, S/o. హుస్సేన్ జానీ, డో.నెం. 12-7-18-1, వెజిటబుల్ మార్కెట్, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా - 534 350.	31.800
2	0327773000031929	గంగాధర్ లక్ష్మి మానుకొండ, W/o. సుబ్బారావు, డో.నెం. 7-2-12, నాళంవారి వీధి, కొవ్వూరు, తూర్పుగోదావరి జిల్లా - 534 350.	19.000

తేది:30-11-2022
ప్రదేశం: కొవ్వూరు
సం/- **బ్రాంచి మేనేజర్, డి.బి.యస్. బ్యాంకు ఇండియా లి॥ కొవ్వూరు, తూ॥గో॥జిల్లా**

పిఠాపురం పురపాలక సంఘం
టెండరు-కం-వేలం నోటీసు

పిఠాపురం పురపాలక సంఘములో తేది.07-12-2022న ఈ క్రింది చూపిన విధముగా టెండరు-కం-వేలం నిర్వహించబడుచున్నది.

వ.నెం	వివరము	టెండరు దాఖలు సమయము	వేలం నిర్వహించు సమయము	ధరావత్తు	సాల్వెన్సీ
1	కుమారపురం హెడ్ వాటర్ వర్క్స్ వద్దగల పచ్చగడ్డి మరియు ఇతర ఫలసాయం అనుభవించుటకు	ఉదయం 11:00 గంటల నుండి సాయంత్ర 4:00 గంటల వరకు	సాయంత్రం 4:30 లకు	50,000/-	3,00,000/-
2	మార్కెట్ లోపల 27 నెం. షాపింగ్ కాంప్లెక్స్‌లో 6,24,25,26 & 27 షాపులను 3 సం॥ల పాటు లీజుకు ఇచ్చుటకు	ఉదయం 11:00 గంటల నుండి సాయంత్ర 4:00 గంటల వరకు	సాయంత్రం 4:45 లకు	10,000/-	1,00,000/-
3	పట్టణములోని వివిధ ప్రాంతాలలో ఉన్న కొబ్బరిచెట్లు పలసాయం అనుభవించుటకు	ఉదయం 11:00 గంటల నుండి సాయంత్ర 4:00 గంటల వరకు	సాయంత్రం 05:00 లకు	20,000/-	1,00,000/-

కావున ఆశక్తి గలవారు పై చూపిన టెండరు-కం-వేలం కార్యక్రమంలో పాల్గొనగలరు. మిగతా విషయములు ఆఫీసు పనివేళలో తెలుసుకొనగలరు.

సం/- **యం.రామ్మోహన్,** కమీషనరు, పిఠాపురం పురపాలక సంఘం